www.janasakshi.in
జన సాక్షి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
2 మే 2025

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం


**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి**

**సింగరాయకొండ, జనసాక్షి :** ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన బీచ్ సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...కూటమి 10 నెలల పాలనలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. ప్రతి నెలా రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ. 2,717 కోట్లు, ప్రకాశం జిల్లాలో రూ. 2 లక్షల 83 వేల మందికి రూ.123 కోట్లు పంపిణీ చేస్తున్నాం. పింఛన్ రూ.200 నుంచి రూ.2 వేలకు, రూ.2 వేలను రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ.4 వేలకు పెంచాం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ కాలభృతి రూ.10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచామని తెలిపారు. ఎస్సీ, బీసీలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు, ఎస్టీలకు రూ.3.25 లక్షలు ఇవ్వబోతున్నామన్నారు. చేపల చెరువుల రైతులకు రూ.1.50 పైసల సబ్సిడీకి విద్యుత్ ఇస్తున్నాం, మత్స్యకారులకు వలలు, డీజిల్ సబ్సిడీకి అందజేశామని, సోనా బోట్ల వివాదంలో తమిళనాడు ప్రభుత్వం ముందుకు వచ్చి అక్రమంగా ఏపీలోకి ప్రవేశించిన బోట్లపై కేసులు పెడతామని తెలిపింది. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన విజయమని మంత్రి తెలిపారు.







## ఒకటో తరగతి ప్రవేశానికి 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపు

**పొన్నలూరు,జనసాక్షి:** మండలంలోని రెండు ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతికి 25% సీట్లు ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల రెండవ తేదీ నుండి 19వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించవలసి ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి రవిచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, బీసీ, మైనార్టీ , ఓసీలలో అల్పాదాయ వర్గాలవారు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. దరఖాస్తు సమర్పించడానికి తల్లిదండ్రుల ఆధార్ కార్డు ,ఓటర్ కార్డు ,రేషన్ కార్డు, కార్ డ్రైవింగ్ లైసెన్స్ తదితర కార్డులు సమర్పించాల్సి ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి రవిచంద్ర ఈ సందర్భంగా తెలిపారు.

## జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదు

**మద్దతు పలికిన మహిళా సమైక్య**

**కందుకూరు,జనసాక్షి:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులను పెట్టడం సరికాదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మెండ శైలజ, వలేటి కల్పనలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఏఐటియుసి ఆధ్వర్యంలో వైద్యశాల పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరసన ధర్నాకు ఏపీ మహిళా సమాఖ్య కలిసి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా, 3 సంవత్సరాల 7 నెలలు పిఎఫ్ వేయలేదన్నారు. అడిగితే పనిలో నుండి తీసేస్తామంటూ బెదిరిస్తున్నారని వారు తెలిపారు. వైద్యశాలలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవ గొప్పదని , అటువంటి వారిని ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. కరోనా సమయంలో వైద్యశాలలో పని చేసే ప్రతి కార్మికుల్ని దేవుడిలా పూజించిన సంగతి అందరికీ తెలిసిందేనని, అటువంటి వారిని ఇబ్బందులకు గురి చేయటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కార్మికుల చేత పని చేపించుకోవాల్సిన సూపర్వైజర్లు కాంట్రాక్టర్‌కు మద్దతు పలకటం సరికాదని కార్మికులకు న్యాయం జరిగేవరకు వారికి మహిళా సమాఖ్య తోడుంటుందని వారు తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే.మురళి, వై. ఆనందమోహన్, వైద్యశాల పారిశుద్ధ కార్మికులు యనమల వెంకటరత్నం, మరి యమ్మ, ప్రమీల, చిన్న మ్మాయి, రాజు, జార్జ్, సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**కనిగిరి,జనసాక్షి :** మండలంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సీ ఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మేడే వేడుకలలో సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా, జి.తిరుపతయ్య, అరి గన్‌వాడీ నాయకురాలు నారాయణమ్మ, రైతు సంఘం నాయకుడు తులసిరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి బి జేసురత్నం, బిల్డింగ్ వర్కర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

